# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from the Telugu Fine Arts Society*



భద్రగిరిపై నెలకొన్న
రాముని గురించి తప్పక
గుంటా . . .
— త్యాగరాజు

FEBRUARY
1984


TFAS
C/O Dr. R.K. Jonnada
77 Hillcrest Drive
Morristown, NJ 07960


FIRST CLASS




To

# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from the Telugu Fine Arts Society*

సంపుటి 1   ఫిబ్రవరి '84   సంచిక 2


**జనాభిప్రాయం:**

Dear sir,
Congratulations on the creation of the Telugu Fine Arts Society. It is nice to know that a serious attempt is being made to promote our culture. I can only say that I hope that you will succeed in your endeavours.

— Tara Narumanchi,
New Haven, Connecticut

---

**వార్తలు** : శ్రీ వెంపటి చిన్న సత్యం కూచిపూడి నాట్య బృందం 30 మంది కళాకారులతో లానా సంఘము తరఫున అమెరికా పర్యటిస్తున్నారు. శ్రీనివాస కళ్యాణం మొదలయిన నృత్య నాటకలను వారు ప్రదర్శించబోతున్నారు. ఏప్రిల్ 21న న్యూయార్కులోనూ, జూన్ 23న న్యూ జెర్సీలోనూ నృత్యప్రదర్శనలను ఏర్పాటు చేయబోతున్నారు.

2. కన్నెటికట్, హిందూ దేవాలయము కలిపి మార్చి నెలలో శ్రీ పురందర దాస 500 Anniversary జరుపుతున్నారు. వివరములు తెలిసినవెంటనే మీకు తెలుపుతాము.

3. తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘపు ఉగాది ఉత్సవము మార్చి 31న న్యూయార్క్ P.S.139 (Queens) లో జరుగుతున్నదని ఇప్పుడే అందిన వార్త.

---

**TEMPLE NEWS** : The Hindu Temple at 45-57 Bowne Street, Flushing, New York is offering classes in Indian music from Feb 2nd. Mrs Kauta Simantini will teach Carnatic vocal music, Mrs Gomati Sundaram - violin; Charges are $20 per month; Ustad Hamid Hossain will teach Hindustani vocal, Sitar, Tabla Ghajal and Harmonium ($30 a month). The claases will he held over weekends. Kathak dance classes by Sri Satyanarayana Charaka will start from April 84. For furthur information, please contact Mr Naidu at Hindu Temple 212 461 9757; and Dr Jyothi Rao 212 886 4647.


EVERY DAY IS A SALE DAY

EVERY DAY IS A SALE DAY

EVERY DAY IS A SALE DAY

**BEST BUY IN TOWN**

**J. P. General GROCERS**

86-15 ROOSEVELT AVE.
JACKSON HEIGHTS, N.Y. !!'&.
(212) 639-6300

*We carry a full range of Indian/Pakistani Groceries and spices. Patak's Pickles. Long Grain Rice. Toordal and many more items.*
*Mail Order accepted.*
*Rent Video Cassettes Dollar a day.*
*Fresh vegetables, records and audio cassettes are available.*

Ample Parking Available.
**Open 7 Days 10.00 a.m. to 7.30 p.m.**

EVERY DAY IS A SALE DAY

0184S 1284

# ఏది సంస్కృతి ...... శ్రీ లవణం, విజయవాడ, ఆం.ప్ర.

(విజయవాడ, నాస్తిక కేంద్రానికి చెందిన శ్రీ లవణం గారు 1984 జనవరి 14న న్యూజెర్సీ ఫ్రాంక్లిన్ టౌనులో 'తెలుగు కళాసమితి' నిర్వహించిన 'సంక్రాంతి శోభ' లో యిచ్చిన ఉపన్యాస సారాంశం.)

మానవత్వం దృష్టిలో చూచినప్పుడు సంస్కృతి అంటే ఏమిటి అనేది పెద్ద సమస్య. సాధారణంగా మనం నృత్యం, సంగీతం, సాహిత్యం, చిత్రలేఖనం, స్థాపత్యం మొదలైన వాటిని సంస్కృతిగా తీసుకుంటాము. కానీ, మరో వైపు నుంచి చూస్తే ఈ లలిత కళలను సాధన చేసిన కళాకారులు సంస్కృతీ సంపన్నులుగా వ్యవహరిస్తున్నారా? వారిలో సహనం కనబడుతోందా? వారు ఈర్ష్యకి, ద్వేషానికి, భయానికి, దుష్టత్వానికి దూరంగా ఉన్నారా? ఈ ప్రశ్నలకు మనం గుండెమీద చెయ్యివేసుకుని సమాధానం చెప్పలేము. అందుచేత లలిత కళలు అవిగా సంస్కృతి కావు. అవి సంస్కృతిని పెంచడానికి, సంస్కృతిని వ్యక్తీకరించి ప్రసారం చేయుటకు సాధనాలు మాత్రమే.

అలాంటప్పుడు సంస్కృతి ఎక్కడ ఉంది? అది మానవుల్లో ఉంది. వారి ప్రవర్తనలో ఉంది. మనిషికీ మనిషికీ మధ్య ఉండే సంబంధాల్లో ఉంది. నేను ఎక్కడైతే నిర్భయంగా తల ఎత్తుకుని చూడగలనో అక్కడ స్వాతంత్ర్యం ఉందన్నారు విశ్వకవి రవీంద్రులు. నిర్భయత్వంలో స్వాతంత్ర్యమే కాదు. సంస్కృతి కూడా ఉంది. నేనంటే మీరు భయపడి, మీరంటే నేను భయపడితే పరస్పర భయంలో సంస్కృతి ఏది? మనిషిని చూసి తోటి మనిషి భయపడితే మన వ్యవస్థలో సంస్కృతి లోపించిందన్నమాట. నన్ను చూసి ఒకరు భయపడకూడదు. మరొకర్ని చూసి నేను భయపడకూడదు. అలాంటి సంబంధాలను నెలకొల్పడంలో సంస్కృతి ఉంది. అందుకే సంస్కృతికి పరస్పర అవగాహన, పరస్పర సహకారం ముఖ్యం. సహనం సంస్కృతికి పునాది అంటారు. భిన్నత్వాన్ని సహించలేకపోతే సత్యశోధన ఎలా సాధ్యం? మౌఢ్యం సంస్కృతికి వ్యతిరేకం. మన హృదయ కవాటాలు మనసు మూసుకుని పోకుండా తెరుచుకుని ఉండాలి. OPEN MIND కావాలి. లేకపోతే తాపట్టిన కుందేటికి మూడే కాళ్ళనడంలో మౌఢ్యంలోపాటు సంకుచితతత్వం ఉంది. సంకుచిత తత్వం అసహనాన్ని, ద్వేషాన్ని, హింసనూ ప్రేరేపిస్తుంది. అందుకే కులం, మతం, జాతి, దేశం హద్దుల నుంచి సంస్కృతిని విడదీయాలి. హిందూ సంస్కృతి, ముస్లిం సంస్కృతి అంటూ లేదు. క్రైస్తవ సంస్కృతి, యూదు సంస్కృతి అంటూ లేదు. అమెరికన్ సంస్కృతి, రష్యన్ సంస్కృతి అంటూ లేదు. కులం, మతం, జాతి, దేశం, భాష, ప్రాంతం మొదలైన భిన్నత్వాలను అధిగమించి, తోటి మానవుని మానవునిగా వ్యవహరించగలగడంలో సంస్కృతి ఉంది.

పరస్పరం కలుస్తూ, పరస్పరం అవగాహన పెంచుకుంటూ అందరం ఒకే జాతికి చెందినవారమనే విశ్వ మానవ కుటుంబాన్ని సమకూర్చడంలో సంస్కృతి ఉంది. భయాన్ని, సంకుచితత్వాన్ని పారద్రోలితే మానవ సంబంధాల్లో అభయం ఏర్పడుతుంది. ఆత్మీయత పెరుగుతుంది. అభయం, ఆత్మీయతలో ఆనందం, అనురాగం, సంతోషం, సంతృప్తి అభివ్యక్తమౌతాయి.

భిన్నత్వానికి కూడలి అయిన ఈ అమెరికన్ సమాజంలో అభయాన్ని, ఆత్మీయతను పెంచే మన సంస్కృతి పరులుగా తెలుగువారు వ్యవహరించగలరని, సంస్కృతి సంపన్నమైన సమాజ నిర్మాణానికి తోడ్పడగలరనీ ఆశిస్తున్నాను.

## గులాబీ ఆదర్శం

పువ్వు పువ్వుని రక్షించుకోడానికి
ముల్లు ముల్లుని పదును పెడుతుంది
రక్తాన్ని కళ్ళజూశానన్న తృప్తి
ఆ ఎరుపు జీరలో
శత్రువుని భయపెడుతున్న వేడి
ఆ ముల్లు వాడిలో
అందుకే గులాబీ మొక్కంటే నాకిష్టం
దానికి మాత్రం మనమంటే అయిష్టం
నువ్వు నేను పిరికివాళ్ళమని
దాని కసహ్యం.

— వీరభద్రరావ్ పమ్మి.


(212) 565-6516



Ali Appliances Inc.

T.V'S • VIDEOS • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT

MIR J. ALI

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

# సిగ్గు కథ - 'చెందూ'

నేనిప్పుడు బిగ్గరగా నవ్వను. మహా అయితే ఒక చిరునవ్వు! ఎవరితోపకితే వాళ్ళతో గంటల తరబడి కబుర్లు వేసుకు కూర్చోను. సిగ్గూ, బిడియం! నా తల నేలను తాకేదాకా వంచగలను కూడాను। ఒక సాధారణ గృహిణి పాత్రలోకి ఒదిగి పోయాను. ఇప్పుడు నేను తెలివైనదాన్ని. తెచ్చమైన ఆడదాన్ని. నాకిప్పుడు ఇరవై ఆరేళ్ళు!

అప్పుడు నేను అమాయకురాల్ని. బిగ్గరగా నవ్వేదాన్ని. పిచ్చిగా పాడేదాన్ని. గెంతేదాన్ని. జంకు గొంకు లేకుండా అందరితో నవ్వుతూ, నవ్విస్తూ నోటికొచ్చిన కబుర్లు చెప్పేదాన్ని. అప్పుడు నేను చిట్టి పాపను. తెల్లపాపురాన్ని. అప్పుడు నాకు ఆరేళ్ళు!

మానాన్న ఉండేవాడు.మా అమ్మ లేదు. లేదంటే ఉండేదే. చనిపోయింది(ట). నేను పుట్టిన ఏడాదికే! ఉండి ఉంటే బావుండేదేమో ననిపిస్తుందిప్పుడు. మా నాన్నకు నేనంటే చాలా ఇష్టం! ఒక్కతే పిల్లను కావడం మూలానే అయిఉండొచ్చు! నాకు పూర్తి స్వేచ్ఛనిచ్చేవాడు. అయితే అది 'స్వేచ్ఛ' అని ఇప్పటిదాకా నాకు అర్థం కాలేదు.

చిన్నప్పుడు కోతి కొమ్మచ్చి. ఒంగు దూకుళ్ళు.నేలా బండాట మగపిల్లలతో కలసే ఆడుకునేదాన్ని. అసలప్పుడు నాకు తెలీదు. మనుషుల ఆడా. మగా అని రెండు వేర్వేరు జాతులని. సైకిల్ కూడా తొక్కేదాన్ని.మగ పిల్లలకంటే వేగంగా. అప్పుడదో వింత మా ఊళ్ళో! మగరాయుడనే వాళ్ళంతా! నేనూ ఊరుకునేదాన్ని కాను. తిరిగి ఏదో ఒకటి అనేసేదాకా!

ఉన్నట్టుండి ఓరోజు పెద్ద మనిషిని అయ్యాను (అన్నారు!).ఇరుగూ పొరుగూ అమ్మలక్కలు జేరి. నానెత్తిన మొట్టి నాల్రోజులు మూలన కూచోబెట్టి చిమ్మిలి పంచే కారు.

మళ్ళీ నా ఆటపాటలు యథాప్రకారం కొనసాగాయి. మా నాన్న అభ్యంతరపెట్టలేదు. నా వెంట ఎప్పుడూ పదీ పదిహేను మందిదాకా పిల్లల సైన్యం ఉండేది. వీళ్ళకంతా నేనే నాయకురాలిని. నాన్న స్కూల్ టీచర్ కావడాన నా నాయకత్వానికే భంగమూ కలగలేదు.

మా గుంపులో రాజు అని ఓ వెధవ వుండేవాడు. నా కంటే రెండేళ్ళు పెద్ద! ఒక రోజు ఏదో ఆట ఆడుతుంటే. ఆకాట అనుకుంటాను.... నాకు పధ్నాలుగేళ్ళు వచ్చినా లంగా. జాకెట్ మాత్రమే వేసుకునేదాన్ని.... నా జాకెట్ లోకి చెయ్యి తోసి గట్టిగా నొక్కేడు నాకు చచ్చేంత నొప్పి వేసింది. కళ్ళల్లో నీరు తిరిగాయేమో కూడా! కచ్చ ఆపుకోలేక వాడి చెయ్యి కసుక్కున కొరికాను. నెత్తురొచ్చింది. ఏడ్చుకుంటూ ఇంటికి పరిగెత్తాడు.

ఆ సాయంత్రం వాళ్ళింటిమీదుగాపోతూ ఉంటే వాళ్ళమ్మ పిలిచి తిట్టింది. "పిల్లాడి చెయ్యి అట్లా కొరుకుతావా ఉట్టి పుణ్యానికి- బుద్ధిలేదూ! మీ నాన్నకు చెప్పి తన్నిస్తానుండు!" అంటూ.

నేను ఊరుకోలేదు. "ఉట్టి పుణ్యానికి నేనేం కొరకలేదు. వాడు నా జాకెట్లో చెయి పెట్టి ఎందుకు నొక్కాలి?"

"మరి ఈడొచ్చిన పిల్లవి మగపిల్లలతో ఆడటానికి నీకు సిగ్గులేదూ?వీడింకా నొక్కి ఊరుకున్నాడింకా! రేపు ఎవడో కడుపు కూడా చేస్తాడు! అయినా నీకు సిగ్గులేకపోయినా మీ నాన్నకు లేదూ-ఇట్లా మొగ పిల్లలతో తిరుగుతూ ఉంటే చూట్టానికి. పైటలెయ్యకుండా బయటకు పంపడానికి?"

నాకు మండుకొచ్చింది

"నా ఇష్టమొచ్చినట్లు నేను తిరుగుతాను. నువ్వెవరు నన్నూ మా నాన్ననూ అనడానికి? నీకంత సిగ్గయితే ఇంట్లో మూలన కూచో ముసుగేసుకుని! నాకేం సిగ్గు లేదు. ఇంకొక్కమాట యేమన్నా ఊరుకోను చెప్తున్నా."

ఆవిడ కొంత తగ్గింది నిర్ఘాంతపోయి. "ఇట్లాఅయితే నీకీజన్మకు పెళ్ళికాదే పిల్లా" అంటూ తేల్చేయబోయింది విషయాన్ని.

"నేనేం పెళ్ళికోసం ఇప్పుడు అఘోరించడంలేదులే. నువ్వేం దిగులుపెట్టుకోకు నా గురించి" అని వచ్చేశా.

అప్పట్నుంచీ వాణ్ణి మా గుంపులోంచి వెలివేశాం.

ఇంకో పది రోజులకు మా నాన్న రెండు జతల ఓణీలు కొనుక్కొచ్చాడు. బహుశా రాజు వాళ్ళమ్మ చెప్పిందేమో!నేను వేసుకోకూడదు అనుకున్నా కానీ అవి చాలా బాగున్నాయి రంగు రంగుల డిజైన్లతో. వేసుకున్నాను. నా ఆటల విషయంలో మాత్రం ఏమీ అనలేదాయన.

మా గుంపులోనే ఇంకో అమ్మాయుండేది రేణుక. మహా భయం పిల్లకు. ఎనిమిదో తరగతిలోనే ననుకుంటా సమర్తాడింది. అప్పట్నుంచీ దాని ఆటలూపాటలూ కట్టుబడి. ఇల్లు అదే లోకం ఆ పిల్లకు. అప్పట్నుంచి "ఆడుకుందాం రావే"అంటూ వెళ్ళి పిలిస్తే 'అమ్మో! మమ్మ కొడ్తుంది" అనేది. వాళ్ళమ్మ వింటే నన్ను చివాట్లు వేసేది. కాసేపు కబుర్లు చెప్పి వస్తూ వుండేదాన్ని.

పదో తరగతి పరీక్షలయ్యాక వేసవి సెలవుల్లో దానికి పెళ్ళయిపోయింది.మొగుడి పేరు ధనుంజయరావో ఏదో వుంది. సరదాగా వుండేవాడు. రేణుక వాళ్ళ ఇల్లు మా ఇంటికి చాలా దగ్గర.రోజూ పోయి రేణుక వాళ్ళ తమ్ముడితో చేరి 'బావగారూ! బావగారూ!' అంటూ అల్లరిచేసి ఆటపట్టించేదాన్ని!

ఒకరోజు రేణుక నన్ను లోపలికి పిలిచి ఒంటరిగా గదిలో అన్నది. "ఆయన్ని"బావగారూ!" అని పిలుస్తావేం? 'అన్నయ్యా' అని పిలవలేవూ?"

నాకేం అర్థం కాలేదు. "ఎలా పిలిస్తే ఏముంది? ఎందుకలా అంటున్నావు?" అన్నా.

వాళ్ళమ్మ బయట్నుంచి– అప్పటిదాకా తలుపు చాటున ఉన్నదేమో–లోపలికొస్తూ "ఎందుకా? దాని కాపురంలో నిప్పులు పోస్తే నీకేమొస్తుందే తల్లీ! నీ కంట్లో మా అల్లుడే పడ్డాడా? ఊళ్ళో మగాడెవడూ లేడా? 'అన్నయ్యా' అని పిలిచేటట్లయితే మళ్ళీ రా ఈ ఇంటికి! లేదూ మా మానాన మమ్మల్ని బతకనివ్వు!" అంది.

నేను నిర్ఘాంతపోయాను. వీళ్ళ ఉద్దేశమేమిటి? ఇంత ఘోరంగా ఎలా ఊహించగలరు వీళ్ళు? 'బావగారూ!' అనడంలో తమాషాగా. సరదాగా అల్లరి పట్టించాలనే చిన్నతనపు భావమే నాకుంది. నాకు వాళ్ళ మీద విపరీతమైన అసహ్యమేసింది.

జన్మలో వాళ్ళ గడప తొక్కలేదు.

అప్పటికీ నేను బిగ్గరగా నవ్వేదాన్ని. జంకుగొంకు లేకుండా అందరితో నవ్వుతూ

GREETINGS

FOR

THE TELUGU FINE ARTS SOCIETY

from

G O M A   C H A N D R A

TRAVEL AGENT

Please contact me for all your domestic and international travel needs for excellent, courteous and efficient services at BARGAIN PRICES.

Telephone:

(212) 725-2496    11 A.M. - 5 P.M.

(212) 478-9208    7 A.M. - 9 A.M.

HOME VIEWING HAPPINESS FROM

hvi

Home Video (India) Pvt. Ltd.

FOR BEST QUALITY ORIGINAL

VIDEO CASSETTES

OF HINDI & REGIONAL FILMS

Sole Distributors for
North America:
N. SETHIA (N.Y.), INC.
310 Madison Av. Suite 704
New York, NY 10017.
(212) 557-1114/1115

# సిగ్గు కథ

నవ్వేస్తూ కబుర్లు చెప్పేదాన్ని. గంటల తరబడి. గెంతేదాన్ని! అప్పుడు నేను చేది పిల్లని. అప్పుడు నేను కొండవాగును. అప్పుడు నాకు పదహారేళ్ళు!

అప్పటికి నా పదో తరగతి పరీక్షలయిపోయాయి. నాన్నకు ట్రాన్స్ఫరయింది. కొత్తవూళ్ళో డిగ్రీకాలేజీ ఉంది. ఇంటర్‌లో జాయినయ్యాను.

మా క్లాస్‌మేట్ ఒకతను మా ఇంటి దగ్గర్లోనే ఉండేవాడు. ఒక వారం తర్వాత పరిచయం అయ్యాడు- సుబ్బారావు. కాలేజ్‌కు కలిసి వెళ్ళి. కలిసే వచ్చేవాళ్ళం. మా క్లాస్‌మేట్స్ అడిగేవాళ్ళు. "నీ బాయ్ ఫ్రెండా!" అని. నా కర్థమయ్యేది కాదు. "ఫ్రెండ్!" అనేదాన్ని. వాళ్ళు నవ్వేవాళ్ళు. నేను పట్టించుకొనేదాన్ని కాదు.

మే మిద్దరమూ కబుర్లు చెప్పుకుంటూ, నవ్వుకుంటూ దారివెంట వెళుతుంటే, ఇళ్ళల్లోంచీ వాకిళ్ళలోంచీ కుతూహలంగా, వింతగా చూస్తుండేవాళ్ళు మా వీధివాళ్ళు. నాకు "జూ"లో నడుస్తున్నట్లుండేది.

ఒక రోజు కాలేజ్‌కు వెళ్ళేసరికి గోడల మీద బొమ్మలు. బూతుకూతలు - నన్నూ, సుబ్బారావును కలిపి. ఆ రాసిన దద్దమ్మ ఎవడో తెలుసుకుని చితకబాదాలన్నంత కోపమొచ్చింది నాకు. వాడికి లాభించేదేమిటి? ఏ పైశాచికానందం వాడికి కలుగుతుంది? నే నెవరికి అపకారం చేశాను? నన్ను పలకరించిన ప్రతివారికీ నవ్వుతూ సమాధానం చెప్పానే? ఒకవేళ మా ఇద్దరి మధ్య ఆ బూతే (అప్పటికి నాకు సరిగా తెలీదు బూతు అంటే!) ఉంటేమాత్రం పనిగట్టుకు ప్రచారం చేయవలసిన అవసరమేమిటి ఈ వెధవకు?

ఆ విషయమయితే క్రమంగా మాసిపోయింది కానీ సుబ్బారావుని వాళ్ళింట్లో తిట్టారట. అప్పట్నుంచీ నాతో మాట్లాడటం మానేశాడు. అంతకన్నా ముఖ్యంగా నాన్న కూడా కొంచెం సీరియస్‌గానే ఈ విషయాన్ని తీసుకోవడం. "మరీ క్లోజ్ ఫ్రెండ్‌షిప్ చేయకమ్మా మగపిల్లలతో! లేనిపోనిగొడవలన్నీనెత్తికిచుట్టుకుంటాయి' అన్నారు.

నాకు ఏడుపొచ్చింది. నా ప్రవర్తనమీద నమ్మకం లేక కాదు. ఇట్లా గొడవలు జరిగితే నా భవిష్యత్తుకు దెబ్బ అని ఆయనకు భీతి కలిగినట్లుంది. మొట్టమొదటిసారిగా నా ప్రవర్తనకో హద్దును నిర్దేశించారు.

అయితే ఆ హద్దును అతిక్రమించకుండా నేనెన్నాళ్ళో వుండలేకపోయాను. మాట్లాడకుండా వుండలేకపోవడం నా స్వభావం ఎవరితోనయినాసరే! మగ, ఆడస్నేహితులని నాకు విడదీయబుద్ధి అయ్యేది కాదు.

అది జరిగిన నాలుగు రోజులకనుకుంటాను. కాలేజ్ నుంచి వస్తుంటే వెనక నుంచి వినిపించింది. "సుబ్బారావుగాడు లక్కీ ఫెలో రా— ఇలాంటిదాన్ని పట్టేదంటే!" అని

వెనక్కి తిరిగి చూశాను.

సుధు! మా క్లాస్‌మేట్! వెధవ! క్లాసులో ముంగిలా వుండేవాడు. ఎవడితోనో వస్తూ అంటున్నాడు.

నాక్కోపం వచ్చింది. "నిజం తెలుసుకోకుండా పిచ్చిపిచ్చిగా వాగడం వంటికి మంచిది కాదు" అన్నాను తీవ్రంగా.

"నేను నిన్ను అనలేదు" అన్నాడు.

"ఎవరిని గురించి అన్నదీ అర్థం అవుతూనే వుంది. అతి తెలివి చూపించకండి!" అన్నాను.

"నీ గురించే అన్నాననుకో! ఏం చేస్తావేం?" తలెగరేస్తూ లెక్కలేనట్టు మాట్లాడాడు

"మీ అమ్మో చెల్లో మీ పక్కింటివాడితో తిరుగుతోందని నేను ప్రచారంచేస్తే నువ్వేం చేస్తావు?"

"చెప్పు తీసుకు పళ్ళు రాలగొడతాను!"

చటుక్కున వంగి, కాలి చెప్పు తీసి ఆ చెంపా ఈ చెంపా వాయించాను. మిడిగుడ్లువేసుకుని అవాక్కై నిలబడిపోయాడు.

మేం కాలేజీలో చేరి సంవత్సరం కూడా కాకపోవడం వలన, అతనికి పెద్దగా బలగం సమకూరకపోవడం వలన ఆ గొడవ కాలేజీలో గుప్పుమన్నా తర్వాత మరే ఇతర పరిణామాలకూ దారి తీయలేకపోయింది— అంతటితో సమసిపోయి.

మళ్ళి ఇంటర్ సెకండియర్‌లో.... అన్నపూర్ణ అని ఒకమ్మాయి కొత్తగా వచ్చింది. వాళ్ళ నాన్నగారు బ్యాంక్ మేనేజరు. ట్రాన్స్ఫరయి కొత్తగా వచ్చారా ఊరికి. వాళ్ళ ఇంటికి వెళ్ళి వస్తుండేదాన్ని. తనకో అన్నా తమ్ముడూ. అన్న పేరు విద్యాసాగర్. ఫైనల్ బి. ఎస్సి చదివేవాడు తమ్ముడి పేరేదో వుంది. నైన్త్ చదివేవాడు. నలుగురమూ ఎప్పుడూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ కారమ్స్ ఆడేవాళ్ళం. బాగా స్నేహంగా ఉండేవాళ్ళం. వాళ్ళ అమ్మగారు కూడా మాతో కలిసిపోయేవారు.

ఓ రోజు కాలేజీ నుంచి వస్తుంటే.... ఆ రోజు అన్నపూర్ణ కాలేజీకి రాలేదు.... విద్యాసాగర్ ఎదురయ్యాడు. పలకరింపులయ్యాక అన్నపూర్ణ రాలేదేమని అడిగితే- తనకు తలనొప్పి అని చెప్పాడు. తర్వాత మా చెల్లాయి నోట్సు అడిగేరట కదా మీరు మీకివ్వమంది!" అంటూ ఇచ్చాడు. నేనాశ్చర్యపోయాను. తనను అడిగినట్లు నాకేమీ గుర్తులేదు. అయినా తీసుకున్నాను. ఇంటికొచ్చాక ఏమి నోట్సు. ఎందుకు పంపిందా అని ఆలోచిస్తూ ఆ నోట్స్ తిరగేస్తుంటే ఒక కవర్ కనిపించింది. తీసి చూస్తే లోపల లెటర్.... విద్యాసాగర్ నాకు వ్రాసేడు. దాన్ని పూర్తిగా చదవలేదు నేను. చదివిందంతా అర్థమూ కాలేదు. నన్ను ప్రేమిస్తున్నట్లు రాసేడని మాత్రం తెలిసింది.

నేనెంతఆశ్చర్యపోయానో! విద్యాసాగర్ ఆ పేటలోనే ఆదర్శ విద్యార్థి. బుద్ధిమంతుడు. నేనెవరికైనా అతనిట్లా రాశాడని చెప్తే చస్తే నమ్మరు. పైగా నేనే అతనేదో అల్లరిపెట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు అనుమానిస్తారు. అతనికిట్లాంటి బుద్ధి పుట్టిందేమిటి చక్కగా చదువుకోక అని విచారించి ఆ లెటర్ తీసుకుని సరాసరి వాళ్ళ అమ్మగారిని కలుసుకుని విషయం చెప్పి లెటరిచ్చాను. ఆవిడ నన్ను బ్రతిమాలింది. ఈ విషయం ఎక్కడా అనవద్దని. నేను సరే అని తలూపి వచ్చేశాను. ఆవిడ కొడుకుని ఏమని తిట్టిందో నాకు తెలీదు కానీ తర్వాత ఆ కుటుంబంతో పూర్వం అంత సన్నిహితంగా మసలలేకపోయాను.

మళ్ళీ డిగ్రీ ఫస్టియర్‌లో మరొకడు.... రమణ.... అప్పుడు నాకు ఆటలంటే ఆసక్తి చావలేదింకా. జావెలిన్ త్రో నన్ను బాగా ఆకర్షించింది. అందులో రమణదే ఎప్పుడూ ఫస్ట్ ప్రైజ్. అతన్ని పరిచయం చేసుకుని నేర్చుకుంటానన్నాను. ప్రతి రోజూ ఉదయమే జావెలిన్ పట్టుకుని మా ఇంటి ఎదురుగా ఉండే గ్రౌండ్స్‌కు వచ్చేవాడు. జావెలిన్ ఏ పొజిషన్లో ఎలా పట్టుకోవాలో చూపించి సరిచేస్తుండేవాడు. మొదట్లో నేను గమనించలేదు కానీ తర్వాత తర్వాత అర్థమయింది. అతను కావాలనే నన్ను తాకేంత దగ్గరగా వచ్చి జావెలిన్ మీద నా చేతులను సవరిస్తున్నట్లు తాకడమూ, మోచేతులతో నా గుండెలమీద నొక్కడమూ.... ఇదంతా అతనత్యంత సహజంగా చేసేవాడో లేక నా అమాయకత్వమో గానీ నేనేమాత్రమూ గ్రహించలేకపోయాను. ఓ రోజు ఆ విషయమై నేను అతన్ని మందలిద్దామని అనుకుంటూ ఉండగానే..వాడు...ఆ వెధవ...నన్ను గట్టిగా కౌగిలించుకుని- అది చలికాలం. మంచుమూలానా దూరాన వున్న మనుషులు స్పష్టంగా అవుపించరు- ముద్దు పెట్టుకోవడానికి ముందుకు వంగేడు నేనతన్ని జుట్టు పట్టుకొని వెనక్కినెట్టి మొహం వాచేలా చివాట్లు పెట్టాను.

అప్పటికయినా నాకు బుద్ధి వచ్చుంటే బావుండేది. రాలేదు. ఇంకా ఎన్ని ఎదురుదెబ్బలు. ఒక్కొ దాన్నీ ఓపిగ్గా భరిస్తూ.... ఓ కాలేజీ లెక్చరర్.... ఓ రచయిత ననుకునేవాడు- ఎంతమందివెధవలు- ఎన్నిరకాలుగా.. వీళ్ళంతా వెధవలు. కాస్తంత చనువుగా, స్నేహంగా ఉంటే చాలు దీనికి ఒళ్ళు కావ్వెక్కి నాతో అనుభవం కోరి ఇట్లా స్నేహం చేస్తోందనుకుంటారు. ఒక్కొక్కడూ తన ధనాన్నీ, అధికారాన్నీ, అవకాశాన్నీ, బలగాన్నీ, తెలివినీ, బలాన్నీ అన్నింటినీ ఉపయోగించి ఒకహృదయాన్నీ తద్వారా ఆమె శరీరాన్ని లేదా డైరెక్టుగా ఆమె శరీరాన్నే గెల్చేయడానికి లోబర్చుకోవడానికి చచ్చేంత ప్రయత్నం చేస్తారు. వీళ్ళకు ఆడది మనిషి కాదు. సుఖాన్ని అందించే వస్తువు. నయానో, భయానో ఆడదాన్ని లొంగదీసుకోవడమే వీళ్ళ లక్ష్యం. ప్రేమూపెళ్ళి అని కబుర్లు చెప్తేనేం! ఒంటరిగా గదిలో బంధించి అయితేనేం! వీళ్ళ ఉద్దేశం చివరికి అదే.

చుట్టూవున్న కాకుల అంతకన్నా ఊరుకోవు. ఎక్కడ ఎవరు నవ్వుతూ మాట్లాడుతున్నారో గమనించి వాళ్ళకు సంబంధాలు అంటగట్టడం! వీళ్ళ దృష్టిలో ఏ అమ్మాయీ స్వేచ్ఛగా నవ్వుతూ బయట తిరగకూడదు. దేవుడా! దేవుడా! ఎట్లా క్షమిస్తున్నావు వీళ్ళందరినీ నువ్వు.

డిగ్రీ అయింది. అదృష్టవశాత్తు బాంక్‌లో క్లర్క్‌గా ఉద్యోగమొచ్చింది. అక్కడా వదలరు.... ప్రతివాడూ ప్లాన్స్ వేస్తాడు.... ఎలాగైతేనేం ఓ మొగుడు దొరికాడు. నిజంగా మంచివాడు. నాన్నలా అతనూ జాబ్ చేస్తున్నాడు. పెళ్ళయ్యాకా వెనకటి స్వేచ్ఛ తగ్గలేదు. హాయిగా అందరితో సరదాగా గడిపేస్తుండగా ఒక రాత్రి ఆయన నెమ్మదిగా చెప్పారు.

"చూడూ! నువ్వందరితోనూ ఫ్రీగానూ ఫ్రాంక్‌గానూ మాట్లాడడం నాకు నచ్చింది. అయితే ఒకటి గుర్తుపెట్టుకోవాలి నువ్వు! మన చుట్టూ ఉన్న ప్రపంచం! అది మన గురించి ఏమనుకుంటుందో కూడా గమనించాలి కదా! నువ్వు ఇట్లా అందరితో బిగ్గరగా నవ్వుతూ, జోక్స్ వేసుకుంటూ తిరుగుతుంటే మా కొలీగ్స్ నీ గురించి నీచంగా మాట్లాడుకోవడం. నన్నో దద్దమ్మగానూ, చవటగానూ జమగట్టి, వ్యంగ్యంగా సానుభూతి చూపడం లాంటివి చేస్తున్నారు. నువ్విట్లా మాట్లాడడం నీ మగస్నేహితులలో కూడా దురూహలు రేపుతుందేమో నన్న అనుమానం కలుగుతోంది నాకు. నీ గురించి ఎవరుగానీ నీచంగా భావించడం భరించలేను నేను. నీకిట్లా చెప్పడం నాకూ కష్టంగానే వుంది. నువ్వు అందరితోనూ మరీ ఇంత ఫ్రీగా కాక కొంత రిజర్వ్‌డ్‌గా వుంటే మంచిదనిపిస్తుంది నాకు. నేను నిన్ను శాసించడం లేదు. ప్లీజ్! నువ్వు శాంతంగా ఆలోచించి చూడు! నీకూ తెలుస్తుంది."

నా కేడుపొచ్చింది.

నే నిప్పుడు బిగ్గరగా నవ్వను. మహా అయితే ఒక చిరునవ్వు! ఎవరితో పడితే వాళ్ళతో గంటల తరబడి కబుర్లు వేసుకు కూర్చోను. సిగ్గూ, బిడియం! నా తల నేలను తాకేదాకా వంచగలను కూడాను. ఒక సాధారణ గృహిణి పాత్రలోకి ఒదిగిపోయాను. ఇప్పుడు నేను తెలివైనదాన్ని. అచ్చమైన ఆడదాన్ని. నాకిప్పుడు ఇరవై ఆరేళ్ళు.

—'చెందూ'




శ్రీపురాణం సుబ్రహ్మణ్య శర్మ గారి సౌజన్యంతో

Do you know you can dial direct to India and your hometown ?

To call, dial 011-91-area code and number of the party you wish to call.

Some important numbers of towns/cities in India : (area codes)

| | |
|---|---|
| Ananthpur | 8554 |
| Bangalore | 812 |
| Belleri | 8392 |
| Bhimavaram | 8816 |
| Bombay | 22 |
| Calcutta | 33 |
| Chandragiri | 8574 |
| Guntur | 863 |
| Hyderabad | 842 |
| Kakinada | 884 |
| Madras | 44 |
| Mangalore | 824 |
| Masulipatam | 8672 |
| Mysore | 821N |
| Nellore | 861 |
| New Delhi | 11 |
| Ongole | 8592 |
| Rajahmundry | 883 |
| Renigunta | 8754 |
| Tadepalligu | 8818 |
| Vellore | 416 |
| Vijayanagara | 8922 |
| Vijayawada | 866 |
| Visakhapatn | 891 |
| Warangal | 8712.. |

For example to call Hyderabad : dial 011, then 91, then 842 and then your party's number.
For places not mentioned (not numbered yet) like Tirupati, call the nearest area code (in case of Tirupati, call Renigunta, area code 8754) and then dial 0, when the operator will come and connect you with Tirupati.
For additional asistance call toll free 1-800-874-4000.

Unit price of tel.call : : Standard rate is $6.12 1st min When you dial from 6.00 pm to 1.00am EST. Indian Standard Time (IST) is about 10½ hours AFTER our time. i.e., when it is 9.30pm here in New York, it is about 8am NEXT DAY in India. On April 29th of this year, when the "day light savings time" is readjusted here, 10.30pm here will correspond with 8am of NEXT DAY in India.
Particular person calling with operator asistance costs more.
Economy dialing price is $3.67 1st min and it is from 11 am to 6 pm EST (In India it will be 9.30 pm same day to 4.30am of next day).
Additional minutes cost $3.47 and $2.08 respectively in the Standard and Economy rates of dialing. The times not covered by the above two is "discount" rate at $4.59 for the 1st min and $2.60 per additional minute.

Now enjoy calling your people in India !

*Collected : Dr. K.V. Rao (New York)*

ముఖస్తుతి చేసేవారందరూ స్నేహితులుకారు ; కష్టాలలో సహాయం చేసినవాడే స్నేహితుడు.

## ఉద్యమ మురిమిందంటే

అలలెత్తిన సాగరమెన్నడు కోరదు విశ్రాంతి
ఉడుకెత్తిన నెత్తురు కెప్పుడు అంటదు విభ్రాంతి.
పడగెత్తిన పాలకజాతుల వంచన కెదురొడ్డి
శిరసెత్తిన శక్తులు సాగితె ఆగదు విక్రాంతి.

ఒక ఉప్పెన ఉరికిందంటే తప్పదు ఉత్పాతం.
ఒక ఊపిరి రగిలిందంటే తప్పదు ఉద్ఘాతం.
తన కుత్తుక అదకత్తెరలో తడబడుతూ వున్నా
ఒక ఉద్యమ మురిమిందంటే తప్పదు పోరాటం.

ఏ వేషం పేరిట ఎందుకు వెర్రి వివాదాలు
ఆ వేశం పొంగే జాతికి వద్దు తగాదాలు.
దరి కట్టిన చీకటి మూకల కూటమి ఛేదించి
జనకోటికి అందించాలి వినూత్న ప్రభాతాలు.

—డా॥ సి. వారాయణరెడ్డి


**For Your Legal Needs in the Tri-State Area**

**RADHIKA S. NAGUBANDI**

**ATTORNEY AT LAW**

49 Maple Avenue, New City, NY 10956

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Laws, Andhra University, India*

**APPOINTMENTS CAN BE MADE IN** NEW YORK & NEW JERSEY

**(914) 634-3696 — (914)** 634-4004 **(evenings)**


018431284

# 1984 సంవత్సరములో పండుగలు

| | |
|---|---|
| జనవరి 15 | సంక్రాంతి |
| జనవరి 26 | ఇండియా రిపబ్లిక్ డే |
| జనవరి 30 | గాంధీ వర్ధంతి |
| ఫిబ్రవరి 29 | మహాశివరాత్రి |
| మార్చి 17 | హోలీ పండుగ |
| ఏప్రియల్ 2 | తెలుగువత్సరాది |
| ఏప్రియల్ 10 | శ్రీరామనవమి |
| ఏప్రియల్ 14 | అంబేద్కర్ జయంతి |
| ఏప్రియల్ 20 | గుడ్ ఫ్రైడే |
| జులై 1 | రంజాన్ |
| జులై 31 | మంగళగౌరి వ్రతము |
| ఆగస్టు 10 | వరలక్ష్మీవ్రతము |
| ఆగస్టు 11 | శ్రావణ పూర్ణిమ |
| ఆగస్టు 15 | భారత స్వాతంత్ర్య దినోత్సవం |
| ఆగస్టు 19 | శ్రీకృష్ణ జన్మాష్టమి |
| ఆగస్టు 30 | వినాయక చతుర్థి |
| సెప్టెంబరు 7 | బక్రీద్ |
| అక్టోబరు 2 | గాంధీ జయంతి |
| అక్టోబరు 3 | మహార్నవమి |
| అక్టోబరు 4 | విజయదశమి (దసరా) |
| అక్టోబరు 6 | మొహరం |
| అక్టోబరు 12 | అట్లతద్ది |
| అక్టోబరు 23 | నరక చతుర్దశి |
| అక్టోబరు 24 | దీపావళి |
| అక్టోబరు 28 | నాగులచవితి |
| నవంబరు 1 | ఆంధ్రప్రదేశ్ అవతరణ |
| నవంబరు 14 | నెహ్రూ జయంతి |
| డిసెంబరు 6 | మిలాదినబి |
| డిసెంబరు 25 | క్రిస్టమస్ |

**గాంధీక్షేత్రం - 521123 - దివి తాలూకా - కృష్ణాజిల్లా- ఆంధ్రప్రదేశ్.**

ఆంధ్రప్రదేశ్ మాజీ విద్యాశాఖామంత్యులు, ప్రస్తుత శాసన సభ్యులు గాంధీక్షేత్ర వ్యవస్థాపకులు, అధ్యక్షులు శ్రీ మండలి వెంకట కృష్ణా రావుగారు సెప్టెంబరు 1983 ప్రాంతములో రాజారామమోహన రాయ్ 150 వ వర్థంతి సందర్భములో BRISTOL CITY నకు ఆహ్వానించబడ్డారు. ఆ సందర్భమున వారు ఇంగ్లండు, అమెరికా, కెనడా దేశములలోని స్వచ్ఛంద సంస్థలను, పెక్కుప్రాంతములలో తెలుగు సంఘ సమావేశములలోనూ ప్రసంగించారు. వారు 1977లో దివి తాలూకాలో ముంచుకొచ్చిన ఉప్పెన సమయములో చేసిన సేవలు, గాంధీక్షేత్ర స్థాపన మనకందరకు విదితమే. అమెరికాలోని తెలుగు సంస్థలు కూడా ఎంతో సహాయం చేశాయి. వారందరికే కృతజ్ఞతలు తెలుపుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు పై పండుగ విషయములు సూచించారు. SIR RICHARD ATTENBOUROUGH, "గాంధీ" చిత్రములో వలె తిరిగి ప్రసిద్ధి చెందిన గాంధీ సిద్ధాంతములను, సూత్రములను రాంబోవు సంవత్సరములలో మన ముందునను ప్రచారము చేయువలసిందిగా వారు కోరారు. వారిని పై చిత్రములో

## MATH WONDERS

1. Can you add up all the numbers from one to fifty and answer in ten seconds ?
2. Sri Ramanujam, the great mathametical wizard of early 1900's once was sick and was visited by one of his professors. His visitor casually told him that he came by a taxi whose number was the most odd number. Sri Ramanujam asked him what that number was. The visitor replied "1729". Immeditaely Ramanujam said "Well, it is the sum of two numbers in cubes, expressed in two ways". Do you know the sets of two numbers which produce 1729 when added ?
3. Do you know the present Maths wizard of the world ?
4. Can you tell in 5 secs whether 1567390 can be divided by 11 with no remanders ?

(ANSWERS IN PAGE 9)


For your dining pleasure

Visit

INDIA RESTAURANT

VEENA

(212) 672-0100

VEGETARIAN & NON-VEGETARIAN CUISINE

VEENA THALI ...ONLY $4.95

75-14 BROADWAY, ELMHURST
QUEENS, NEW YORK 11373

closed on mondays

(212) 672-0100

# అంజలి

- రచన: శ్రీ వి. సీతారామయ్య
వుడ్‌సైడ్, న్యూయార్క్

(గాయక శిరోమణి కీర్తిశేషులు శ్రీ ఘంటసాల వేంకటేశ్వరరావుపై)

చ. కరుణరస ప్రధానమగు కమ్మని కావ్యము పోలె నామదిం
జెరుగని ముద్ర వైచినవి, చెన్నుగ సన్మధురంబుగా నిరం
తరము మనంబుపైన నమృతమ్మును జిల్కుచు నీదు గానమా
ధురుల రుచుల్ కృతజ్ఞులతో నొసరించెద నే నంజలుల్.

ఉ. అంచిత భక్తి మీర పరమాత్ముని మోహన గాన పంక్తి మె
ప్పించిన త్యాగయాదులగు పెద్దలలో నిను జేర్పగాదగున్
ఎంచగ నీ కళామయతకే బిరుదంబులవేమి లెక్కయో!
కాంచన పర్వతంబు పయి కాంచన హారమలంకరించుటే!

ఉ. చేతను వీణియన్ గలిగి చిత్రము హర్షమయమ్ముగా కళా
మాత సరస్వతీ రమణి మంజుల నాదము చేయుచుండగా
ధాత నినుం సృజింపదగు, తద్వర నాదము సంగతంబు సం
గీత కళారవంబులకు గేహముగా నొనరించి యుండెనో!

శా. గంధర్వుల్ విని యుష్మదాగమనమున్ గాంధర్వవిజ్ఞాన గాం
ర్వాంధత్వంబును వీడియుండిరని నే నాశింతు, యుష్మద్యశో
గంధంబచ్చటి వారి కచ్చెరువు గల్గం జేయగా బోవదే?
గాంధర్వంబును 'ఘంటసాల' మన నాకాంక్షింతు నున్నాదిపై.

మ. ఉపమాన ప్లవమాన సుస్వరములై, ప్రాచీన సంగీత పూ
ర్ణవ మాధుర్య మనోజ్ఞతాఢ్యముల, యామ్ర స్నిగ్ధ సేవర్ణ్య ప
ల్లవ సంతుష్ట పికస్వనంబు తెప్పాదు ల్లాసంబుగా వించెనే
స్తవనీయోజ్జ్వల గాన మాధురికి, నమస్కారంబు నీ ప్రజ్ఞకున్.

మ. కరుణశ్రీ కమనీయ కావ్యరచనా కౌశల్య విస్ఫూర్తి సుం
దర సుస్పష్ట భవద్గళోద్గత తర సార్ద్ర స్వచ్ఛ గానంబు నే
వరియించెన్, మకరంద మాధురుల నే వర్షించు వక్తృత్వమున్
మరియొక్కండు పఠింప నర్హతను సంపాదింపగా జాలునే?

చం. తెలుగను పాలసంద్రము మథించి పాపయశాస్త్రి కైతయున్
తెలుగుదనంబు రమ్యముగ దీర్చెడు పాపయ రమ్యచిత్రముల్
తెలుగుల హృత్పవిత్రతను దెల్పెడు నీ మహనీయ గానమున్
లలిత కళాత్రివేణిగ నలంకృతి యయ్యె త్రిలింగ భూమిపై.

## Miss-Conception

A girl walked up to the information desk in a hospital and asked to see the "upturn."

"I think you mean the 'intern,' don't you?" asked the nurse on duty.

"Yes," said the girl. "I want to have a contamination.' "

"You mean 'examination,' " the nurse corrected her.

"Well, I want to go to the 'fraternity ward,' anyway."

"I'm sure," said the nurse, "that you're thinking of the 'maternity' ward."

To which the girl replied:

"Upturn, intern; contamination, examination; fraternity, maternity . . . what's the difference?

WITH THE BEST COMPLIMENTS FROM:

V E N K A T A S. G O R T I

ATTORNEY AT LAW

349 East 149th Street

Suite 710

BRONX, NY 10451.

(212) 292-4403

**SAVE TAXES**

CONSULT

**DAMA VENKAIAH**

FOR

- Tax Planning
- Accounting Services
- Tax Preparation
- Audit Representation
- IRA/KEOGH Plans
- Personal Financial Planning
- Deferred Annuities
- Tax Advantaged Investments
- Income Splitting Devices
- Estate Tax Planning

**FINANCIAL SERVICES**

**(212) 359-7384**

**(212) 762-7173**

## తెలుగు కళా సమితి సంక్రాంతి శోభ ముఖ్య విషయములు

1. విజయవాడ నాస్తిక కేంద్రము తరఫు నుండి శ్రీ లవణం గారు విశిష్ట సంస్కృతిని గురించి మాట్లాడారు.
2. సుమారు 22 మంది పిల్లలు నాటకలోనూ, సాంస్కృతిక కార్యక్రమములలోనూ పాల్గొన్నారు. తెలుగులో నాటకము నాలుగు వారములలో నేర్చుకుని ఏ విధముగా తడబడకుండా మాట్లాడి నటించారు.
3. ఆరోజున 106 పెద్దలు, 28 మంది youths, 52 మంది పిల్లలు వచ్చారు. మొత్తం $460.00 చందాలు వచ్చాయి. ఖర్చులు పోను 126 డాలర్లు తక్కువయింది. ఒక స్కూల్లో HEAT లేనందువల్ల ఇంకొక స్కూలుకు మార్చవలసి వచ్చినందువల్ల అనుకోని ఖర్చులు వచ్చాయి. కాని భోజనములకు వండిన మహిళలు వంటకాలను విరాళాలుగా ఇచ్చారు. వారందరికీ కృతజ్ఞతలు.
4. ఆరోజున రాజరాజేశ్వరీ పీఠమునుండి శ్రీ జానకిరామ శాస్త్రిగారు, ఆశీర్వచనములు, సుచారకులు చక్కని వైదిక పద్ధతి మీద చూపించారు.
5. మనం ముందు ముందు ఆహ్లాదకరమైన కార్యక్రమముల ఏర్పాటు చేయబోతున్నాం. ఎక్కువ సంఖ్యలో అందరూ పాల్గొని కార్యక్రమముల నిజయప్రదముగా జరిపించవలసినదిగా కోరుతున్నాము. కార్యక్రమమునకు కనీసం 125 మంది వచ్చినట్లయితే మనకొచ్చే చందాలతో నష్టం లేకుండా బాగా నిర్వహించవచ్చును. అందుకే తప్పక వస్తారని, మా పత్రిక కయ్యే ఖర్చులకు సరిపోతుందని కోరుకుంటున్నాము. మీ మిత్రులను స్నేహితులను కార్యక్రమములకు రమ్మని, పిలువమని కోరుతున్నాము.

THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A Non-profit Organization)

తెలుగు కళా సమితి

### MEMBERSHIP APPLICATION FORM

Member: Mr/Mrs. Dr/Ms. ________________ ________________
Last First

Spouse: Mr/Mrs. Dr/Ms. ________________ ________________
Last First

Children/ Date of Birth ________________ ________________
________________ ________________
________________ ________________

Address: ________________________________
No./Street/Apt. No.
________________________________
City/State/Zip Code

Phone: ________________________________

Occupation: ________________ ________________
Member's Spouse's

I do not have any objection to publish MY NAME/ SPOUSE'S NAME/CHILDREN'S NAME/CHILDREN'S AGES/ ADDRESS/PHONE NUMBER/MY OCCUPATION/SPOUSE'S OCCUPATION in your annual membership directory.

Date ________________ Signature ________________

Membership: ( ) Life $100.00, ( ) Family $15/yr.
( ) Single $10/yr, ( ) Student $5/yr.

Children above 18 and working should obtain separate membership.

Mail Checks to: Dr. R.K. Jonnada
77 Hillcrest Avenue
Morristown, NJ 07960

Phone: (201) 267-1764

** Registration of the corporation is in the Process.

FOR YOUTH ACTIVITIES & YOUTH FUNCTIONS PLEASE CONTACT

MR. MADHU JONNADA

(201) 267-1764

YOU ARRANGE WHAT YOU NEED

### ANSWERS TO MATH WONDORS

1. It is easy to calculate : You see, 1+50 = 51; 2+49 = 51, like that you have 25 pairs of 51s; which adds to 51 multiplied by 25 or 1/4 of 51 x 100. That equals 1775.
2. 1729 = 1
2. $1729 = 1^3 + 12^3$ Or $10^3 + 9^3$
3. Mrs Sakuntala Devi of India.
4. If the difference of the odd and even numbers of 1567930 is either a zero or a multiple of 11, there will no reminder.

## INTERESTING FACTS

According to US Bereau of Census the Asian Indian popuLation in USA in 12/83 was 387,223, not counting those who have become citizens.

During 1983, Telugu fims production and release was the highest amongst all languages of film production in India.

Tamilnad Govt has recently passed a Govt Order whereby all cinema halls in Tamil Nadu show Tamil films for at least 9 months in a year !

1982 statistics indicate, New York with 7,071,639 people (not counting the floating population) is the most populated city in USA. Second is Chicago with 3,005,072, followed closely by Los Angeles with 2,966,850, then Philadelphia, Houston, Detroit etc.

Main ethnic race in USA is Protestantism (66%), followed by Roman Catholism (26%) and Judaism (3%). Yet these 3% control virtually everything in USA !

At the end of 1982, USA had 15,422 airports (not counting private ones), 2,491 heliports and 491 seaplane bases. Do you know which is the busiest commercial airport in USA and in the world ? Answer in next issue.

## త్యాగరాజ కీర్తనలు

తెలుగువారికి త్యాగరాజ కీర్తనలు ఒక పెన్నిధి. ఈ కీర్తనల గురించి పలువురు పలురకాల వ్యాఖ్యలు వారి వారి సంస్కారాలకు అనుగుణంగా చేస్తూ వచ్చారు. కోలారు బంగారుగనుల నుంచి శ్రీ కొల్లూరి సత్యరామప్రసాద్ అనే ఇంజనీర్ త్యాగరాజస్వామివారి కీర్తనలలో సామాజిక స్పృహ, వూహాశక్తి, సందేశం అనే అంశాల గురించి ప్రస్తావిస్తూ కొన్ని కీర్తనలకు తమ తమ ఆసక్తికరమైన వ్యాఖ్యానాలను జోడించి పంపారు. చాలా కృతులు స్వామివారివి బహుళ ప్రాచుర్యంలో ఎందుకులేవు అని ఆలోచిస్తే జవాబు మనకు చప్పున స్ఫురించక పోయినప్పటికీ, రాగాలలో వైవిధ్యం వుండటం చేత కొత్త పాటలపై ఆసక్తికలవారికి సుమారు యాభైదాకా కల ఈ కృతులు తమ తమ ప్రతిభను ప్రదర్శించటానికి గాయకులకు అస్కారమిస్తాయని వారు అంటున్నారు.

అసావేరి రాగము . ఆదితాళము

పల్లవి ॥ సారి వెడలిన ఈ కావేరిని చూడరే ॥సారి॥

అనుపల్లవి॥ వారు వీరనుచు చూడక తానవ్వారిగా భీష్టములనొసంగుచు ॥సారి॥

చరణాలు ॥ దూరమున నొకతావున గర్జన భీకరమొకతావున నిండు కరుణతో
నిరతముగ నొకతావున నడచుచు వరకావేరి కన్యాకామణి॥సారి॥
వేడుకగా కోకిలలు మ్రోయగను వేడుచు రంగేశునిజూచి మరియా
రేడు జగములకు జీవనమైన మూడు రెండు నదినాథుని జూడ
॥సారి॥
రాజరాజేశ్వరియని పొగడుచు జాజిసుమముల ధరామరగణములు
పూజ విరుగడల నేయగ త్యాగరాజు సన్నుతురాలై ముద్దుగ
॥సారి॥

"అతి వేగంగా ఒకచోట, హోరులో మరోచోట, కటాక్షాన్ని చూపెట్టుతూ మరోచోట, ముద్దులొలికే కన్యలాగ యాత్రకై [సారి] బయలుదేరిన ఈ కావేరిని చూడండి. పుణ్యాత్ములూ, పాపాత్ములూ అనే భేదభావంలేక అందరినీ పవిత్రులను చేస్తూ ఈ నది ప్రవహిస్తోంది

తనకు ఇరుప్రక్కలా కోకిలలు కూస్తూండగా, [శ్రీరంగంలోని] రంగనాథుణ్ణి స్పృశించి, తరువాత పదునాల్గులోకాలకు అధిపతి అయిన పంచనదీశ్వరుణ్ణి [మూడు రెండు నదినాధుని] చూసుకునేందుకై, తనను "రాజరాజేశ్వరీ" అని పొగడుతూ బ్రాహ్మణ సమూహాలు [ ధర+అమర గణములు ] పూలతో పూజిస్తూండగా పయనిస్తోంది.

ఈ పాటలోని కవితా చమత్కృతి ఏమిటంటే, ఇందులో కావేరిని గంగతో పోల్చారు త్యాగయ్య. రంగేశుని పాదాలను తగిలి, శివునివద్దకు వెళ్ళేవరకూ ఆమె కన్యకామణి. [గంగ విష్ణువు కాలినుండి పుట్టిందనీ, శివుని భార్య అనీ పురాణాలు చెపుతున్నాయి.]

కావేరీ నది అస్తవ్యస్త ప్రయాణాన్ని సూచించడానికా- అన్నట్లు 'అసావేరి' రాగాన్ని ఎన్నుకోవడం మరో విశేషం.

నదీస్నానం కోరికలను నిరాటంకంగా [అవ్వారిగా] తీరుస్తుందనే భక్తులనమ్మకాన్ని చూపెట్టడంతోపాటు, నది కిరుప్రక్కలంగల ప్రకృతి సౌందర్యాన్ని వర్ణించడంలో త్యాగయ్య అసాధారణమైన ప్రజ్ఞను కనపరిచాడు.

తెలుగువారి స్వభావం:
ఒకడు ఆంధ్రుడు
ఇద్దరు ఆంధ్ర మహాసభ
ముగ్గురు అవిశ్వాస తీర్మానం
— వృ.సు.శ.

## :) Just for Laughs

.. .. ..

Oneday a priest phoned Board of Health to have a dead mule removed from his lawn. The clerk sarcastically said "I thought priests take care of the dead". Unhesitatingly the priest replied "We do; but we try to get in touch with the relatives first" !

.. ..


# Happy New Year Compliments of

# Burra International, Inc.

**Investment • Marketing • Consulting**

## 7 West 18 Street
## New York, NY. 10011

# అమెరికా ఆచారాలు - అందరి సమస్యలు - డా. వేమూరి రామకృష్ణమూర్తి

మోరిస్ ప్లైన్స్, న్యూజెర్సీ.

## PART I : నూతన దంపతులు - వారి సమస్యలు

(ఏ విషయమైనా ఇతరులకు తెలిసేలా చేయాలన్నా లేక వారిలో ఆలోచనలను రేకెత్తించాలన్నా తాము అనుభవిస్తే వాటిలోని కష్టసుఖాలు, లోతుపాతులు తెలుస్తాయి. నా స్వానుభవాలను, ఇతరుల అనుభవాలలో కలిపి ఏర్పడిన నా నిశ్చిత అభిప్రాయములను చెప్పదలచుకున్నాను. ఇవి ఎవరినీ ఉద్దేశించి వ్రాసినవి కావు, విమర్శ కోసం కావు. నూతన దంపతులకు, ఇక్కడ స్థిరపడిన తల్లిదండ్రులకు ఎదురవుతున్న సమస్యలకు పరిష్కార సూచనలు వెలికి వస్తాయేమోనన్న ఆశే ఈ వ్యాసానికి కారణం.)

మన హిందూమత సాంప్రదాయం, పద్ధతుల ననుసరించి, ఇక్కడ నివసిస్తూ ఇండియాకు వెళ్ళిగానీ, ఇండియానుండి గానీ పెళ్ళి చేసుకున్న వారికి రకరకాల సమస్యలు ఎదురవుతున్నాయి. వీటిలో కొన్ని ఎదురుచూడనివి, కొన్ని తమంతకు తామే కల్పించుకున్నవి, మరికొన్ని అన్ని విషయములు క్షుణ్ణంగా ఆలోచించకుండా సృష్టించుకున్నవి. ఏది ఏమైనా కొన్ని సమయములలో ఈ సమస్యలు పెద్దవై చివరకు విడాకులకు కూడా దారి తీస్తున్నవి. కొత్తగా వచ్చినవారు, ఇక్కడి పరిస్థితులను, వ్యవహారములను గ్రహించుకోకుండా ఇక్కడి నాగరికత ఇదేనేమోననుకుని "INDEPENDENT"గా ఉండాలనుకుని కొత్త సంసారములో అనవసరమైన ఒత్తిడులు కలుగజేసుకుని వేరుపడి పోతున్నారు. ఆవేశం చల్లారగానే మళ్ళీ కలుస్తున్నారు. మళ్ళీ వచ్చే అభిప్రాయభేదములను పరిష్కరించుకోవలసినది మళ్ళీ వాళ్ళిద్దరే. మన దేశములో లాగా ఇతరుల ప్రమేయము ఇక్కడి సంసారములలో వుండదు. కూలంకషంగా చర్చించుకుని కలుసుకున్నా, విడిపోయినా వాళ్ళే నిర్ణయించుకోవాలి. కేవలం అమెరికా రావటం కోసమే వివాహం చేసుకుని INDEPENDENT గా బ్రతకాలి అనుకున్నప్పుడు ఈ సమస్యలకు అందరూ బాధ్యులే. అసలు INDEPENDENT గా ఉండటం అంటే ఏమిటి? అర్థం సరిగ్గా తెలియనప్పుడు, వివాహం ముందే తల్లిదండ్రులకు, కాబోయే spouse కు తమ నిర్ణయాలు చెప్పవచ్చుగా? అలా చేస్తే ఆ అభిప్రాయాలకు విలువనిచ్చే తోడే దొరకడానికి ఆస్కారం వుంది. అమెరికాకు వచ్చేద్దామన్న ఉత్సాహోద్రేకాలలో - ఇక్కడి జీవితం తెలియక - వివాహం చేసుకుని FINANCIAL INDEPENDENCE అనే ఇంద్రధనుస్సును పట్టుక వేళ్ళాడి, సంసారం చక్కబెట్టుకోవాలనుకున్న Effort చేయక Marriage break అయ్యే పరిస్థితులు కల్పించుకోవడం అవివేకం. శ్రీ పట్టాభి సీతారామయ్య గారన్నట్లు, "MARRIAGE IS A PROCESS OF PERMUTATIONS AND COMBINATIONS AMONG TWO COORDINATORS BUT NOT TWO COMPETITORS."

ఏ దేశంలో గాని ప్రతి వ్యక్తి వివాహానికి ముందు తన spouse తో కలిసి వుండడానికి ఎక్కువ కాలం ప్రయత్నిస్తాను అనే నిర్ణయం తీసుకోగలుగుతేనే ఆ సంసారం చక్కగా సాగుతుంది. ఇద్దరి నుండి సమానంగా Effort కావాలి. తమకు కావలసినవేమో, తమ అభిప్రాయాలేమో క్షుణ్ణంగా చర్చించుకుని ఒడంబడిక కుదుర్చుకోవాలి. ఇండియాలోని వివాహాలు ఒకరికొకరు బానిసగా తయారు చేస్తాయి అనే అపోహలో, అమెరికా ఒక స్వర్గమని గాలిమేడలు కట్టుకుని, ఇక్కడకు వచ్చిన తరువాత అవే ఊహలను వృద్ధి చేసుకుని విపరీత పరిస్థితులను ఏర్పరచుకొంటున్నారు. ఇండియాలోనే మేము FORWARD, QUITE ADVANCED అనుకుని - తెలిసీ తెలియని పరిస్థితులలో - ఇక్కడి నాగరికతను IMITATE చేస్తున్నారు కొందరు. ఈ మధ్య శ్రీ లవణంగారు చెప్పినట్లు "ఒక వ్యక్తి సంస్కారవంతుడు అని చెప్పాలంటే అతన్ని చూసి ఇతరులు భయపడకూడదు." మనం ఈ culture ను చూసి భయపడి గానీ, మోజుపడి గానీ Imitate చేయటం మన్ని మనం నవ్వులపాలు చేసుకోవటమే. కొన్ని సంవత్సరాలు, ఒక నాగరికతలో పెరిగి, ఇంకొక నాగరికతలోనికి వచ్చి అర్థం చేసుకోవాలంటే ఎన్నో సంవత్సరములు పట్టవచ్చు. అన్ని నాగరికతలలోనూ మంచి, చెడూ వుంటాయి. భార్యాభర్తలు ఓర్పుగా ఉంటూ చర్చించుకుని తమ సంసారమునకు అవసరమయిన విధానములను అలవరచుకోవాలి. ఇతరుల ప్రమేయం ఇక్కడ వుండదు కాబట్టి కొన్ని సమయములలో ఇది కష్టసాధ్యమవుతుంది. అందుకే ఓర్పు, సహనం రెండూ కావాలి. ఏ వ్యక్తీ భవిష్యత్తును గూర్చి ఖండితంగా చెప్పలేడు. కానీ తాను అనుభవంలో నేర్చుకున్న పాఠంలో భవిష్యత్తులో వచ్చే పరిస్థితుల గురించి ఆలోచించగలడు. ఈ విషయములలో తల్లిదండ్రుల అవసరం ఎంతో వుంటుంది. వారి అనుభవాలలో, మన అభిప్రాయాలను జత కూర్చగలుగుతే కొన్ని ప్రశ్నలకు సమాధానాలు దొరుకుతాయి. కొన్ని సమస్యలకు solutions దొరుకుతాయి. ఇక్కడి నుండి వెళ్ళి త్వరత్వరగా పెళ్ళి చేసుకునే వాళ్ళకు ఈ విషయములన్నీ చర్చించుకోవటానికి, ఒక నిర్ధారణకు రావడానికి Time వుండదు. ఒక్కో సారి Vacation వుండదు. అందుకని తమ నిర్దుష్టమైన అభిప్రాయాలను వివాహ పూర్వం కనీసం తమ తల్లిదండ్రులకు, దగ్గరి వారికి చెప్పగలుగుతే కొంత మేలు. అంతేగానీ ఎక్కడ అమెరికా వెళ్ళడానికి వీలుండదేమోనన్న భయంలో మూసిపెట్టుకుని అభిప్రాయాలు వెల్లడి చేయనందు వల్ల వచ్చే అనర్థాల విషయం ముందే చెప్పాను. మనం FIRST GENERATION వాళ్ళం. ఇటూ అటూ లేకుండా త్రిశంకు స్వర్గంలో వున్నవాళ్ళం. కాబట్టి ముఖ్యంగా వివాహ విషయాలలో - ఇది జీవితాంత కాలం వుండేది - నిజం చెప్పడం అవసరం. ఒకరినొకరు అర్థం చేసుకోవాలి. సహనం, ఓర్పు కావలి. మనకు మనమే న్యాయమూర్తులం ఈ దేశంలో. మన సంసారాలను మనమే చక్కబరుచుకోవాలి - "మనం కలిసి వున్నందువల్ల ప్రయోజనం వుందా" అని ప్రశ్నించుకుని సమాధానములను గూర్చి ఆలోచిస్తే ఎన్నో లాభాలు కనిపిస్తాయి. అదే భవిష్యత్తుకు నాంది.

---

క్షమించడం ఉత్తమం, మరచిపోవడం ఉత్తమోత్తమం



**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

in association with

**THE CARNATIC MUSIC ASSOCIATION OF NORTH AMERICA, INC.**

తెలుగు కళాసమితి, ఉత్తర అమెరికా కర్ణాటక సంగీత సమాఖ్య.

requests your participation

**in celebrating**

# T R I N I T Y D A Y

# త్రిమూర్తి దినోత్సవము

as a tribute to SAINT THYAGARAJA, SRI SYAMA SASTRY & SRI MUTHUSWAMI DIKSHITAR

**ON MARCH 17, 1984, SATURDAY, AT 10 AM AT FOOD & SCIENCES AUDITORIUM,**
**COOK COLLEGE, RUTGERS UNIVERSITY,**
**NEW BRUNSWICK, NEW JERSEY.**
**Auditorium Phones:**
(201) 246-9219, 9329, 9084.

PROGRAM: 10 AM - Group Singing of Pancharathhams, kritis of Syama Sastry and Dikshitar, 11 AM to 12 NOON - Local Artists, 12 NOON to 1 PM - Lunch, 1 PM to 4 PM - Local Artists.

Those interested in singing or playing instruments in Carnatic Style may

Please contact:

(201) 267-1764, (201) 463-0876, (201) 267-7424, (212) 463-5472, (212) 886-4647,

(212) 776-6595.

##########################################################################

DIRECTIONS: New Jersey Turnpike Exit 9 to 18 West to 1 South:
Route 287 South, Route 440 South & 287 North and Gardent State Parkway to ROUTE 1 SOUTH:

Route 1 South after Sears in New Brunswick take exit to College Farm Road. Bear Right and after approximately 2/10 of a mile find the Building on your right.

Route 1 North after Route 130 intersection and Johnson & Johnson Personal products exit on right to College Farm Road and follow the above directions.

##########################################################################

**YOUR DONATIONS ARE GRACEFULLY ACCEPTED. PLEASE PASS THE INFORMATION TO YOUR FRIENDS & NEIGHBORS. PLEASE ATTEND AND MAKE THIS A GRAND SUCCESS.**

##########################################################################

**రాబోవు కార్యక్రమం: ఉగాది, APRIL 7, 1984, శనివారం**

**3:00 P.M.** SAMPSON G. SMITH MIDDLE SCHOOL
FRANKLIN TOWNSHIP, NEW JERSEY.

పెద్దల నాటిక, పిల్లల నాటిక (?), నృత్య ప్రదర్శనలు, విచిత్ర వేషధారణ, మొదలగు కార్యక్రమములకు సన్నాహాలు జరుగుతున్నాయి. మీ ప్రజ్ఞలు, ఉత్సాహం ఎంతో అవసరం.